అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 27 మే 2024 పేజీలు : 04

# తాడిపత్రి సంఘటనలో తప్పుడు కేసులు ఎత్తి వేయండి

- నా కుమారులు హర్ష, సాయి ప్రతాప్‌రెడ్డిలపై తప్పుడు కేసులు పెట్టారు
- ధర్మవరం వైసీపీ నాయకులపై కేసులు పెట్టడం ఎంత వరకు సబబు
- జిల్లా ఎస్పీని కలిసిన తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి


జిల్లా ఎస్పీని కలిసిన అనంతరం బయటికి వస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి తదితరులు

**అనంతపురం, మే 26 ప్రభాతవార్త బ్యూరో**

ఎన్నికల్లో భాగంగా పోలింగ్ అనంతరం ఈ నెల 14వ తేదిన తాడిపత్రిలో జరిగిన సంఘటనలో నా కుమారులు హర్షవర్ధన్‌రెడ్డి, సాయిప్రతాప్‌రెడ్డిలకు ఎలాంటి సంబంధం లేదని, ఆరోజు ఉదయం 8:30 గంటలకే ఇంటి నుంచి కుటుంబ సభ్యులతో వెళ్లిపోయారని, అందుకు సిసి పుటేజీలే సాక్షమని, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అభిప్రాయ పడ్డారు. ఈ మేరకు అనంతపురం జిల్లా ఎస్పీని ఆదివారం కలిసి తాడిపత్రి సంఘటనను వివరించి తప్పుడు కేసులను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. తాడిపత్రి సంఘటనలో పోలీసులు వ్యవహరించిన ఏకపక్ష చర్యలను ఎస్పి దృష్టికి తీసుకెళ్లారు. తాడిపత్రిలో ఈ నెల 14వ తేదిన వైసీపీ ఏజెంట్‌ను టిడిపి వారు కొట్టారనన కారణంతో ఏజెంట్‌ను పరామర్శించి టిడిపి నాయకుడు సూర్యముని ఇంటి వద్దకు వెళ్తున్న సందర్భంలో 14వ తేది మధ్యాహ్నం గొడవలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఆ గొడవల్లో తమ కుమారులు హర్షవర్ధన్‌రెడ్డి, సాయిప్రతాప్‌రెడ్డిలు లేరని ఆ రోజు ఉదయం 8:30 గంటలకే బెంగుళూరుకు వెళ్లిపోయారని అయినప్పటికీ సిఐ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు కట్టారని, సిసి పుటేజీలు పరిశీలించి పూర్తి స్థాయిలో విచారించి కేసు నుంచి తమ కుమారులను తొలగించాలని ఎమ్మెల్యే పెద్దారెడ్డి జిల్లా ఎస్పీ గౌతమిశాలిని కోరినట్లు తెలియవచ్చింది. అదే విధంగా 14వ తేది సాయంత్రం ఎమ్మెల్యే పెద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి వర్గాల మధ్య పరస్పరం రాళ్లదాడులు చేసుకున్న విషయం తెలిసిందే. ఆ సంఘటనకు సంబంధించిన కేసులో కూడా తన కుమారులపై కేసులు పెట్టారని ఆ సంఘటనలో కూడా తన కుమారులు లేనందున పూర్తి స్థాయిలో విచారించి కేసులను ఎత్తివేయాలని జిల్లా ఎస్పీని ఎమ్మెల్యే పెద్దారెడ్డి కోరినట్లు సమాచారం. అదే విధంగా తాడిపత్రి సంఘటన జరిగిన సమయంలో ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గన్‌మెన్‌లతోపాటు ఐదారు మంది నాయకులతో తాడిపత్రికి పరామర్శించేందుకు వచ్చారని, ఆ విధంగా పరామర్శించేందుకు వచ్చిన ఐదారు మంది వైసీపీ నాయకులపై కూడా పోలీసులు కేసులు కట్టడం ఏంటని వారు ఏమైనా దౌర్జన్య కాండలో పాల్గొన్నారా అని ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తాడిపత్రి సంఘటనతో సంబంధం లేని ధర్మవరం వైసీపీ నాయకులు కూడా కేసుల నుంచి తొలగించాలని ఎమ్మెల్యే పెద్దారెడ్డి జిల్లా ఎస్పీని కోరినట్లు సమాచారం. తాడిపత్రి ప్రాంతంలో ధర్మవరం ప్రాంతం వారు పాల్గొనలేదని పోలీసులు తప్పుడు కేసులు పెడితే మళ్లీ ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించినట్లు అవుతుందని ఎమ్మెల్యే పెద్దారెడ్డి అభిప్రాయ పడ్డారు. ఈ సంఘటనలకు సంబంధించి పూర్తి స్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని జిల్లా ఎస్పీ గౌతమి శాలి ప్రత్యేకంగా ఎమ్మెల్యే పెద్దారెడ్డికి హామీ ఇచ్చినట్లు తెలియవచ్చింది. జిల్లా ఎస్పీని కలిసిన వారిలో తాడిపత్రి వైసీపీ లీగల్ సెల్ ఇన్‌చార్జ్, న్యాయవాది సత్యనారాయణరెడ్డి కూడా ఉన్నారు.

# అల్లర్ల స్వరం..! అరెస్టుల పర్వం..!

❖ ఎన్నికల గొడవలపై పోలీసులు గరం గరం ❖ కొత్తగా 150 మందిపై రౌడీషీట్లు


కోనుప్పలపాడులో ఎన్నికల ఘర్షణ


తాడిపత్రిలో పోలింగ్ అనంతర అల్లర్లు

**తాడిపత్రి, మే 26, ప్రభాతవార్త**

ఈ నెల 13న నియోజకవర్గ పరిధిలో జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తలెత్తిన హింసకు కారకులైన వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. అల్లర్ల స్వరం గట్టిగా వినిపించిన కొందరు నిందితులపై ఏకంగా రౌడీషీట్లు తెరవడం పోలీసు చర్యల తీవ్రతకు అద్దం పడుతోంది. పోలీసుల ఆంక్షలను, సూచనలను ధిక్కరించి..ఎన్నికల నియమావళిని చులకనగా భావించి ఘర్షణలకు పాల్పడిన వారిపై ఎలాంటి కఠిన చర్యలు ఉంటాయో ప్రత్యక్షంగా పోలీసులు రుచి చూపిస్తుండటంతో నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల నాయకులు, సీనియర్ కార్యకర్తలు, నాయకుల అనుచరుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. తాడిపత్రిలో 7, యాడికి మండలంలో ఒకటి చొప్పున ఎన్నికల అల్లర్ల కేసులు నమోదు చేయగా మొత్తం 765 మంది నిందితులను గుర్తించారు. వీరిలో ఇప్పటికే ఉన్న రౌడీషీటర్లను గాక మరో 150 మందిపై రౌడీషీట్లు తెరిచారు.

### 150 మంది ఎవరంటే..!

ఎన్నికల రోజు చోటు చేసుకున్న అల్లర్లను దృష్టిలో ఉంచుకొని తాడిపత్రి పోలీసు సబ్ డివిజన్‌లోని తాడిపత్రి పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో ఒక కేసుకు సంబంధించి 106 మంది పైన, యాడికి పోలీసు స్టేషన్ పరిధిలో 2 కేసులకు సంబంధించి కోనుప్పలపాడుకు చెందిన 37 మంది పైన, పెద్దవడుగూరు స్టేషన్ పరిధిలో ఒక కేసుకు సంబంధించిన 7 మందిపైన రౌడీషీట్లు తెరిచినట్లు డీఎస్పీ జనార్ధన్ నాయుడు పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల రోజు, అనంతరం జరిగిన అల్లర్లకు సంబంధించి పోలీసులు కేసులు నమోదు చేసి నిందితులను అరెస్టు చేస్తున్నారు. తాడిపత్రికి సంబంధించిన 7 కేసుల్లోని 728 మంది నిందితులకు గానూ ఇప్పటి వరకు 67 మంది తెదేపా, 46 మంది వైకాపాకు చెందిన వారిని వంతున 113 మందిని అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు తెలుస్తోంది. గుర్తించిన నిందితుల అరెస్టులను పోలీసులు వేగవంతం చేశారు. ఏయే కేసుల్లో ఎవరెవరి పేర్లున్నాయో తెలుసుకొని వారు ముందస్తు బెయిల్‌కు ప్రయత్నాలు చేస్తుండటం గమనార్హం. ఒకవైపు కేసుల భయం నిందితులను, మరో వైపు బైండోవర్ బెదద రాజకీయ సంబంధీకులను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఈ విధమైన పోలీసుల చర్యలు ఓట్ల లెక్కింపు ప్రక్రియ రోజు, ఆ తర్వాత ఎలాంటి అల్లర్లకు అవకాశం లేకుండా అడ్డుకట్ట వేస్తున్నట్లుగా సూచిస్తున్నాయి.

### తాడిపత్రిలో కొనసాగుతున్న హైటెన్షన్

తాడిపత్రి అల్లర్లకు సంబంధించిన కేసులో నిందితులను కౌంటింగ్ కంటే ముందే అరెస్టు చేయాలనే సిట్ అధికారుల సంకల్పం, పోలీసుల ప్రయత్నాలు అరాచకశక్తుల్లో హైటెన్షన్‌ను పుట్టిస్తున్నాయి. పోలీసుల గాలింపు చర్యల్లో నిందితులతో పాటు సంబంధం లేనివారు పట్టుపడితే నిందితులకు మాత్రమే కౌన్సెలింగ్ ఇచ్చి రిమాండుకు పంపుతున్నట్లు, సంబంధం లేనివారికి నేరచరిత్ర ఉంటే బైండోవరు చేయడం, లేదంటే ఇంటికి పంపడం జరుగుతోందని సమాచారం. అయినప్పటికీ నిందితులతో పాటు ఇంకా వందలాది మంది ఈ కేసులతో సంబంధం లేనివారు కూడా అరెస్టుల భయంతో అజ్ఞాతంలోనే గడుపుతున్నారు. పోలింగ్ నాటి గొడవలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడానికి రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తల అజ్ఞాత వాసం పోలీసులకు పరోక్షంగా బాగా ఉపయోగపడుతోందనే వాదన వినిపిస్తోంది.

# అలరించిన దేవి మహాత్యం నృత్య,నాటక ప్రదర్శన


నృత్యరూపకం ప్రదర్శిస్తున్న బాలవికాస్ విద్యార్థులు

**పుట్టపర్తి రూరల్ 26 ప్రభాతవార్త**

ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిల యంలోని సాయి కుల్వత్ సభామండపంలో దక్షిణ చెన్నై నుంచి పర్తియాత్రగా పుట్టపర్తికి విచ్చేశారు. ఈ సందర్భంగా తిరువళ్లూరు దక్షిణ సేవాసంస్థల అధ్య క్షుడు మా ట్లాడుతూ భగవాన్ బాబా తిరువళ్లూరు సందర్శించిన సన్నివేవాన్ని గుర్తుచే శారు. సేవా సం స్థల ద్వారా అంధులకు చేస్తున్న సేవలను వివరిం చారు. అనం తరం సేవాసంస్థల గాయకుల ద్వారా సంగీత విభావరిని నిర్వ హించారు. తిరిగి సాయంత్రం చెన్నైకు చెందిన బాలవికాస్ విద్యా ర్థులు దేవి మహత్యం పేరిట గొప్ప నృత్య నాటికను ప్రదర్శిం చారు. ఈ నాటికలో దుర్గా దేవి మహిషి మర్ధన చేసే సన్నివేశం చూపరులను ఎంతగానో అకట్టుకున్నాయి. అనం తరం భజనగీ తాలు అలపిస్తూఉండగా వారి ట్రస్ట్ వర్గాలు వారికి నూతన వస్త్రాలను బహు కరించారు. ఈ కార్యక్రమ ంలో వందలాది మంది తమిళ భక్తులు, విద్యార్ధులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


సంగీత విబావరి నిర్వహిస్తున్న సేవాదళ సభ్యులు.

# 2,06,701 ఓటర్ల చేతిలో 18 మంది భవిత..!

**తాడిపత్రి, మే 26, ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికల్లో కీలక ఘట్టానికి అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. జూన్ 4న ఓట్ల లెక్కింపుకు అవస రమైన ఏర్పాట్లను అనంతపురంలోని జేఎన్‌టీయూలో చేపడుతున్నారు. ఈ నెల 13న జరిగిన పోలింగ్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా 2,48,880 మంది ఓటర్లుండగా 2,06,701 మంది ఓటర్లు 18 మంది అభ్యర్థుల భవితకు బ టన్ నొక్కి బాటలు వేశారు. 42,179 మంది శిరాశాసనం రాయడా నికి ఇష్ట పడలేదు. తాడిపత్రి అసెంబ్లీ పరిధిలో 272 పోలింగ్ బూత్‌లున్నాయి. తాడి పత్రి నియోజకవర్గ ఓట్లను లెక్కించడానికి 14 టేబుళ్లను ఏర్పాటు చేసి 20 రౌండ్లలో ఫలితాలను వెల్లడించనున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా 2548 మందికి గానూ 2,433 మంది, హోమ్ ఓటింగ్‌కు సంబంధించి 53 మందికి, 51 మంది ఓటేశారు. ఈ పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించడానికి తాడిపత్రికి సంబంధించి ఆరు టేబుళ్లను ఏర్పాటు చేసి ఒకే రౌండులో లెక్కింపును పూర్తి చేస్తా రు. ఓట్ల లెక్కింపు తేదీ, సమయం తెలియ జేస్తూ అభ్యర్థులకు నోటీ సుల ద్వారా సమాచారం ఇవ్వనున్నారు.


తాడిపత్రి ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద ఏర్పాట్లు

# కమనీయం లక్ష్మినరసింహస్వామి కళ్యాణమహోత్సవం

-కన్నుల పండువగా జరిగిన గరుడ వాహనోత్సవం
-శ్రీదేవి, భూదేవి సమేతుడై ఊరేగిన నృసింహస్వామి
-వేలాదిగా తరలివచ్చిన భక్తజనులు, కిటకిటలాడిన ఆలయం


కన్నుల పండువగా జరుగుతున్న లక్ష్మినరసింహుని కళ్యాణోత్సవం

**ఉరవకొండ, మే 26 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం వైశాఖ బహుళ తదియ ఆదివారం రాత్రి శ్రీవారి కళ్యాణోత్సవం, గరుడ వాహనోత్సవాలు అత్యంత వైభవంగా నేత్ర పర్వంగా జరిగాయి. ప్రత్యేకంగా అలంకరించిన శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రధాన ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం మేళతాళాలు, మంగళవాద్యాల నడుమ కొండ కిందకు తీసుకువచ్చి గరుడ వాహనంపై కొలువుదీర్చి ప్రధాన ఆలయం చుట్టూ ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ప్రధానాలయం ఆవరణంలోని శోభాయమానంగా తీర్చిదిద్దిన కళ్యాణకట్ట వద్దకు శ్రీదేవి, భూదేవి, నృసింహస్వామి ఉత్సవమూర్తులను తీసుకొచ్చి కొలువుదీర్చి వేలాదిగా తరలివచ్చిన భక్తజనం సమక్షంలో సాంప్రదాయ బద్ధంగా ఆలయ అర్చకులు, వేదపండితుల మంత్రోశ్చరణల మధ్య మంగళవాయిద్యాల నడుమ శ్రీవారి కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో ఎంతో ప్రాధాన్యతగల గరుడ వాహనోత్సవం, స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించి తరించడానికి చుట్టు ప్రక్కల గ్రామాల నుండే కాకుండా జిల్లా నలుమూలలు, కర్నాటక ప్రాంతం నుండి కూడా పెద్దఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయం కిటికిటలాడింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, అర్చకులు ద్వారకనాథాచార్యులు, బాలాజీ, గుండుస్వామి, సత్యనారాయణస్వామి, వాసుస్వామి, ఉత్సవ ఉభయ దాతలు తదితరులు పాల్గొన్నారు.


గరుడ వాహనంపై దేవేరులతో కొలువుదీరిన నృసింహస్వామి






మేళతాళాలతో ఉత్సవమూర్తులను తరలిస్తున్న దృశ్యం

అసాంఘిక శుక్తుల ఏరివేతే లక్ష్యంగా విస్తృత తనిఖీలు
- జిల్లా ఎస్పి మాధవరెడ్డి
భావితరానికి పూర్వవిద్యార్థులు ఆదర్శంగా నిలవాలి
- గురు కృతజ్ఞాతా మహోత్సవంలో ఉపాధ్యాయులు
4 ➤

06ATP26.qxd:06ATP26.qxd 27/05/24 10:57 PM Page 1



## గంగావతిలో ఎమ్మెల్యే కార్యాలయాన్ని ప్రారంభించిన గాలి జనార్ధన్‌రెడ్డి



గంగావతిలో తన కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాలి జనార్ధన్‌రెడ్డి

**బళ్లారి, మే26, ప్రభాతవార్త**

గంగావతి శాసనసభ్యుడు గాలి జనార్ధన్‌రెడ్డి ప్రజల సందర్శనార్థం నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించిన ఆయన ప్రజల ఆదరాభిమానాలతో తాను గంగావతి ఎమ్మెల్యేగా గెలిచినట్లు, వారికి సేవలు అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు, అందుకోసమే తనను కలిసేందుకు వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా వారి సమస్యలు చెప్పుకునేందుకు వీలుగా ఈ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. గంగావతి నియోజకవర్గంలోని ప్రజలు ఏ సమయంలోనైనా ఈ కార్యాలయానికి వచ్చి తమ సమస్యలు, వినతి పత్రాలు అందజేయవచ్చునని, తక్షణమే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కేఆర్‌పీపీ పార్టీని బీజేపీలో విలీనం చేసినందుకు సంతోషంగా ఉన్నదని తెలిపిన ఆయన, తిరిగి ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని గంగావతి నియోజకవర్గం అభివృద్ధికి శక్తివంచన లేకుండా శ్రమిస్తానని, కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే గంగావతి నగరం సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని చెప్పారు. గంగావతి నియోజకవర్గంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అంజనాద్రి పర్వతం అభివృద్ధి చేపట్టి పర్యాటక స్థలంగా తీర్చిదిద్దుతామని, ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి రూ.100 కోట్లు నిధులతో అభివృద్ధి ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయన్నారు. ఈ సందర్భంలో స్థానికే బీజేపీ నాయకులు, వివిధ గ్రామ పంచాయతీల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హోటల్ మేనేజ్‌మెంట్ రంగంలో విస్తృత అవకాశాలు వినియోగించుకోండి

**- కోర్సు విద్యార్థులకు జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రాచే సర్టిఫికెట్ల వితరణ**



విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా

**బళ్లారి, మే26, ప్రభాతవార్త**

హోటల్ మేనేజ్‌మెంట్ రంగంలో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులు బాధ్యతగా కార్యం నిర్వహించి చక్కటి జీవితాన్ని ఉత్తమరీతిలో రూపొందించుకోవాలని జిల్లాధికారి ప్రశాంత్ కుమార్ మిశ్రా పిలుపునిచ్చారు. జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, జిల్లా పరిశ్రమల కేంద్రం, కౌసల్యాభివృద్ధిశాఖ, ప్రధానమంత్రి ఖనిజ క్షేత్ర కళ్యాణ యోజన, జిల్లా ఛేంబర్ ఆఫ్ కామర్స్ సంస్థల సంయుక్తాధ్వర్యంలో జిల్ల పంచాయతీ సభా భవనంలో జరిగిన హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు వితరణ చేసి మాట్లాడారు. నేటి యువతీ, యువకులు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాల్సి ఉంది. తాము ఎంచుకున్న వృత్తులకు తగు శిక్షణ పొంది చక్కటి ఉపాధి పొందవచ్చునని, వాటిల్లో హోటల్ మేనేజ్‌మెంట్ అతి ముఖ్యమైనదని, పోటీ ఉండే ఉద్యోగాలకు బదులు ఇటువంటి వృత్తిపర కోర్సుల్ని ఎంపిక చేసుకుని చక్కటి జీవనం సాగించవచ్చన్నారు. బళ్లారి చేంబర్ కౌసల్యాభివృద్ధి కేంద్రం వారు హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు కింద 60 రోజులపాటు శిక్షణ కల్పించడం, వారికి సర్టిఫికెట్ల పంపిణీ చేస్తుండడం అభినందనీయమని చెప్పారు. సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులకు ప్రముఖ హోటళ్లలో ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగాలు కూడా కల్పించడం శుభదాయకమన్నారు. జెడ్పీ సీఈఓ రాహుల్‌శరణప్ప సంకనూరు మాట్లాడుతూ ఒకదేశం అభివృద్ధి చెందాలంటే మూడు ప్రముఖ రంగాలైన వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగాల పాత్ర అతి ముఖ్యమైనదని, అందులో సేవా రంగం నుంచి యువకులకు ఉద్యోగావకాశాలు హెచ్చుగా లభిస్తున్నాయని, యువతరం ఇటువంటి వృత్తుల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో హోటల్ మేనేజ్‌మెంట్ రంగంలో ఉద్యోగ అవకాశలు అధికంగా ఉన్నాయని, ఆసక్తి గలవారు హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేసి ఉద్యోగాలు పొందవచ్చన్నారు. కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు బళ్లారి, విజయనగర జిల్లాల్లోని ప్రముఖ స్టార్ హోటళ్లలో ఉద్యోగ అవకాశాలు లభించాయని, అభ్యర్థులందరికీ అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జాయింట్ డైరెక్టర్ సోమశేఖర్, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి పి.ఎస్.హట్టప్ప, జిల్లా ఛేంబర్ ఆఫ్ కామర్స్ సంస్థ అధ్యక్షుడు బి.మహారుద్రగౌడ, ఛేంబర్ సంస్థ ఉపాధ్యక్షుడు ఛేంబర్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ చైర్మన్ యశ్వంతరాజ నాగిరెడ్డి తదితర అధికారులు, సిబ్బంది, పదాధికారులు పాల్గొన్నారు.

## జగన్ ముఖ్యమంత్రి కావాలని వేలాంగిణి చర్చ్‌లో వైసీపీ నాయకులు ప్రార్థనలు

**కంబదూరు, మే 26 ప్రభాతవార్త**

జూన్ 4న వెలువడుతున్న ఎన్నికల ఫలితాల్లో వైఎస్ఆర్‌సిపి విజయం సాధజంచి, కళ్యాణదర్గంలో ఎమ్మెల్యేగా తలారి రంగయ్య, రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డి మరోసారి సీఎం క ఆవాలని కంబదూరు వైసీపీ నాయకులు రవి, రాజు, ఈడిగ హరీష్, బ్రహ్మ, తమిళనాడులోని వేలాంగిని మాత చర్చ్‌ను సందర్శించి వారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## ప్రశాంతతకు విఘాతం కల్పిస్తే చర్యలు తప్పవు



ప్రజలకు అవగావాన కల్పిస్తున్న రాయదుర్గం సీఐ శ్రీనివాసులు

**డి.హీరేహాళ్, మే 26 ప్రభాతవార్త**

జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు సందర్భంగా ప్రశాంతతకు విఘాతం కల్పిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని రాయదుర్గం పట్టణ సీఐ శ్రీనివాసులు హెచ్చరించారు. ఓట్ల లెక్కింపు అవసరం ఎంతైనా ఉందని గొడవలకు పాల్పడితే ఉపేక్షించే ప్రశక్తే లేదని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డీఎస్పీ శ్రీనివాసులు పర్యవేక్షణలో డి.హీరేహాళ్ మండలంలోని మురడి గ్రామంలో సీఐ, స్థానిక ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి, కణేకల్లు, బొమ్మనహాళ్ ఎస్సైలు, రాయదుర్గం, డి.హీరేహాళ్ సిబ్బందితో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామంలోని ప్రధాన రహదారులలో మరియు ముఖ్యమైన కాలనీల గుండా పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ కొనసాగింది. ఓట్ల లెక్కింపు అనంతరం సమస్యతో గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా ముందు జాగ్రత్తలు చేపట్టినట్లు సీఐ తెలిపారు. గ్రామంలో గ్రామసభ నిర్వహించి ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కును స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణం సమకూర్చడమే పోలీసుల సంకల్పమని ఆయన చెప్పారు. ఓట్ల లెక్కింపు అనంతరం గ్రామాల్లో గొడవలు నివారించి ప్రజల హక్కులను భంగం కల్పించకుండా స్వేచ్ఛను కల్పించడమే పోలీసుల ధ్యేయమని ఆయన ప్రజలకు సూచించారు. ఆయా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో నిర్వహించే విజయోత్సవ ఊరేగింపులు, టపాసులు కాల్చడం లాంటి వాటిని నిషేదించడం జరిగిందని సీఐ ఆయా రాజకీయ పార్టల నాయకులకు కార్యకర్తలను హెచ్చరించారు. ఓట్ల లెక్కింపు తర్వాత సమస్యాత్మక గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకఉండా గ్రామసభల్లో సామాన్య ప్రజలకు ఆయన భరోసా కల్పించారు. అనంతరం గ్రామంలో నిర్వహించచిన రౌడీ షీటర్లు, పాత కేసుల్లో నేరస్తులైన ముద్దాయిల ఇళ్లను పోలీసులు ఆకస్మాత్తుగా తనిఖీలు చేపట్టి రికార్డులు లేని మూడు మోటార్ సైకిళ్లను సీజ్ చేశారు. కౌంటింగ్ అనంతరం గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకున్న మీరే బాధ్యులని రౌడీ షీటర్లను, పాత కేసుల్లోని నేరస్తులైన ముద్దాయిలను పోలీసులు హెచ్చరింకలు జారీ చేశారు.

## గాళేమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందిస్తున్న వైకాపా మండల కన్వీనర్ ఎం.వన్నూరుస్వామి

**డి.హీరేహాళ్, మే 26 ప్రభాతవార్త**

డి.హీరేహాళ్ మండల పరిధిలోని సోమలాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీగాళేమ్మ అమ్మవారి దేవస్థానం నిర్మాణంకు డి.హీరేహాళ్ వైయస్‌ఆర్‌సీపీ మండల కన్వీనర్ ఎం.వన్నూరుస్వామి ఆదివారం తన వంతు విరాళంగా రూ.10వేలు ఆ గ్రామ పెద్దలకు అందించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని విగ్రహాలకు, దేవాలయాల కొరకు నిత్యం ప్రజా సేవలో భాగస్వామ్యం అవుతూ ప్రజల నుండి మన్ననలు అందుకుంటున్నాడని, గాళేమ్మ అమ్మవారి కృపకటాక్షాలు ఆశీర్వాదంతో ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఉండాలని గ్రామపెద్దలు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బి.నాగరాజు, రామాంజినీ, బి.గోవింద, నంజుండి, రవిగౌడ, ఉమేష్, రఘు, గౌసిద్ధ, బి.దుర్గన్న, కె.నాగరాజు, సిద్ధ తదితరులు పాల్గొన్నారు.

## నగల దుకాణంలో కట్టల కొద్దీ కోట్లు

**నాసిక్, మే 26:** మహారాష్ట్రంలోని నాసిక్‌లో ఓ నగల దుకాణంలో ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులు నిర్వహించిన దాడుల్లో కట్టలకొద్దీ కోట్లాది రూపాయల నగదు పట్టుబడింది. స్థానిక సురానా జ్యుయెలర్స్ యజమాని అప్రకటిత లావాదేవాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఆదాయపు పన్ను శాఖ ఆదివారం దాడులు నిర్వహించింది. ఈ సోదాల్లో సుమారు రూ. 26 కోట్ల నగదు, రూ. 90 కోట్ల విలువైన లెక్కల్లో చూపని ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఐటి శాఖ అధికారులు తెలిపారు. ఆదా యపు పన్ను శాఖ వివిధ బృందాలను ఏర్పాటు చేసి ఈ సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. జ్యుయెలర్స్ యజమాని కుటుంబసభ్యుల ఇళ్లలో కూడా సోదాలు జరిగినట్లు సమాచారం. ఓ బులియన్ ట్రేడర్ వద్ద ఇంత పెద్ద మొత్తంలో నగదు, ఆస్తులు లభించడం చర్చలకు దారి తీసింది. ప్రస్తుతం ఆ వ్యాపారి సంపద ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకు నేందుకు అధికారులు ప్రయత్ని స్తున్నారు. మహారాష్ట్రలో గత కొన్ని రోజులుగా ఆదాయపు పన్ను శాఖ గట్టి నిఘా పెట్టింది. ఇటీవల నాందేడ్‌లో రూ. 170 కోట్ల విలువైన లెక్కల్లో రాని ఆస్తులను సీజ్ చేసింది. తర్వాత తాజాగా నాసిక్‌లో ఈ దాడులు నిర్వహించింది. ఆదాయపు పన్ను శాఖ తీసుకున్న ఈ చర్య మహారాష్ట్రలో కలకలం రేపింది. ఈ నోట్లను లెక్కించడానికి ఆదాయపు పన్ను శాఖకు చాలా గంటల సమయం పట్టింది. దీని కోసం పలు బృందాలను పిలిపించగా ఆ తర్వాత బయ టకు వచ్చిన గణాంకాలు దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయి.

## ఆగిఉన్న బస్సును ఢీకొట్టిన డంపర్

**12 మంది మృతి, మరికొందరికి గాయాలు**



**లక్నో, మే 26:** రోడ్డుపక్కన నిలిచి ఉన్న బస్సు నను ముందునుంచి వస్తున్న డంపర్ ఢీకొనడంతో డంపర్‌పై బస్సు ఎగిరిపడింది. ఈప్రమాదంలో 12 మంది మృతిచెందారు. పదుల సంఖ్యలో తీవ్రంగా గాయపడ్డారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం షాజహాన్‌పూర్ ఖుతార్‌పట్టణంలోని తికునియానుంచి గోలావైపు రెండు కిలోమీటర్లదూరంలో ఒక ధాబా ఉంది. లఖింపూర్‌ఖేరీనుంచి ఒకప్రైవేటు బస్సు శనివారం రాత్రి 11 గంటలప్రాంతంలో ఈ ధాబా వద్ద ఆగింది. కొంతమంది బస్సుదిగి భోజనానికి వెళ్లగా చాలామందిప్రయాణీకులు బస్సులోనే కూర్చున్నారు. అదేసమయంలో ఖుతార్‌నుంచి వస్తున్న బ్యాలస్ట్‌లోడ్ అయిన డంపర్ బస్సును ఢీకొట్టింది. తర్వాత డంపర్ బస్సుపై పడింది.ప్రమాద సమాచారాన్ని స్థాని కులు పోలీసులకు చేరవేసారు. ఈ ఘటనలో 12 మంది మృతిచెందగా 30 మందికిపైగా ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. బస్సులో సుమారు 75 మందిప్రయాణీకులున్నట్లు సమాచారం. క్షతగాత్రులను వైద్యకళాశాలకు తరలించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. బాధితు లంతా సిధౌలిలోని కమ్లాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బడాజాతా గ్రామానికి చెందిన వారని, పూర్ణగిరి మాతను దర్శించుకునేందుకు వెళుతుండగా ప్రమాదంజరిగిందనిచెప్పారు. మృతుల్లో మహిళలు పిల్లల సంఖ్య ఎక్కువ ఉంది. క్షతగాత్రుల ఆర్తనాదాలతో అక్కడ భయానక వాతావరణం అలుముకుంది. క్రేన్‌సా యంతో డంపర్‌ని తీయడానికి గంటసమయం పట్టింది. ఘటనపై యోగి ఆదిత్యనాథ్ సర్కార్ తీవ్ర విచారం వ్యక్తంచేసింది. బాధిత కుటుం బాలను ఆదుకుంటామని హామీ ఇచ్చింది.

## ఆసుపత్రిలో అగ్నిప్రమాదం

**ఏడుగురు నవజాత శిశువుల దుర్మరణం**

### ఆసుపత్రి యాజమాని అరెస్టు

**న్యూఢిల్లీ, మే 26**

దేశరాజధాని ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. తూర్పుఢిల్లీ ప్రాంతం వివేక్ విహార్‌లో ఉన్న శిశు సంరక్షణ ఆసుపత్రిలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఏడుగురు నవజాత శిశువులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురికి చికిత్స అందుతోంది. వీరిలో కొంతమందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది వివరాలప్రకారంశనివారం రాత్రి ఈ సంఘటన జరిగింది. సమాచారం అందినవెంటనే అక్కడికిచేరుకుని మంటల్ని అదుపులోకి తెచ్చారు.మంటలవ్యాప్తికిగల కారణాలపై ఆరాతీస్తున్నారు. కేసునమోదుచేసి పోలీసులుదర్యాప్తు చేస్తున్నారు. మరో ఘటనలో ఢిల్లీలోని షహదారాప్రాంతంలో కూడా ఓ నివాసభవనంలో మంటలు చెలరేగాయి. సమా చారం అందుకున్న వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది 13 మందిని రక్షించారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హాని జరగలేదు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో గేమింగ్ జోన్‌లో చెలరేగిన మంటల్లో 27 మంది అగ్నికి ఆహుతి అయిన సంగతి తెలిసిందే. ఈఘటన నుంచి తేరుకోకముందే ఢిల్లీలో నవజాత శిశువల మరణం ఆందోళనకరంగా ఉంది. కాగా ఈ ఆసు పత్రి యజమానిని ఢిల్లీపోలీసులు అరెస్టుచేసారు. ఆయన్ను అదుపులోకి తీసుకుని ప్రస్తుతం పూర్తి వివరాలు, అనుమతులు, రిజిస్ట్రేషన్, ఇతర లైసె న్సులు అన్నింటినీ వాకబుచేస్తున్నారు. ఢిల్లీలోని ఆసుపత్రిలోజరిగిన అగ్నిప్రమాదంపై ప్రధాని నరేంద్రమోడీ దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. ఈ కష్టసమయంలో నా ఆలోచనలన్నీ మృతుల కుటుంబాలగురించే. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానన్నారు.

## దూకుడు తగ్గించిన తైవాన్ కొత్త అధ్యక్షుడు



**తైపీ, మే 26:** తైవాన్ కొత్త అధ్యక్షుడు లాయ్ చింగ్‌తే బాధ్యతలు స్వీకరిస్తూ చేసిన ప్రసం గంలో చైనాపై విరుచుకుపడ్డారు. బీజింగ్‌కు ఈ విషయం ఆగ్రహం రప్పించిన సంగతి తెలిసిందే. ఇందుకు ప్రతిగా ఆ ద్వీపదేశం చుట్టూ డ్రాగన్ భారీ ఎత్తున సైనిక విన్యాసాలు చేపట్టింది. దీంతో లాయ్‌చింగ్ దూకుడు కాస్త తగ్గించారు. చైనాతో కలిసి సమన్వయం చేసుకుంటూ పని చేసేందుకు సిద్ధమేనన్నారు. ఆదివారం ఒక సమావేశంలో పాల్గొన్న కొత్త అధ్యక్షుడు ఈ వాఖ్యలు చేసారు. ప్రాంతీయ స్థిరత్వం చాలా కీలకమని తైవాన్‌జ లసంధిలో అలజడులను అంతర్జాతీయ సమాజం అంగీకరించదు. ఈ నేపథ్యంలోచైనాతోకలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని, పరస్పర అంగీకారంతో సంయు క్తంగా ఈ అంశాన్ని స్వీకరించాలని కోరుతు న్నానని లాయ్‌చింగ్ బీజింగ్‌కు పిలుపునిచ్చారు. తైవాన్‌లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లోచైనా వ్యతిరేకిగా పేరుపొందిన లాయ్‌చింగ్‌తే విజయం సాధించారు. అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం సం దర్భంగా తమను బెదిరించడం ఆపాలంటూ బీజింగ్‌కు గట్టిగా చెప్పారు. దీనితో ఆగ్రహించిన చైనా తైవాన్‌చుట్టూ భారీ ఎత్తున సైనిక విన్యా సాలు చేపట్టింది. ఈ క్రమంలోనే దూకుడు తగ్గించిన లాయ్‌చింగ్ ఈ వ్యాఖ్యలు చేసారు.

## ఉరవకొండలో తీవ్రరూపం దాల్చుతున్న ట్రాఫిక్ సమస్య..!

**-ప్రధాన కూడళ్లలో ఇష్టారాజ్యంగా రోడ్లపైనే తోపుడుబండ్లు, ఆటోల్లో వ్యాపారాలు**
**- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, పాదచారులు**
**-మాకేమీ పట్టదన్నట్టు వ్యవహరిస్తున్న పోలీసు అధికారులు**



క్లాక్‌టవర్ కూడలిలో స్తంభించిన ట్రాఫిక్

**ఉరవకొండ, మే 26 ప్రభాతవార్త**

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ తీవ్రరూరం దాల్చుతోంది. స్థానిక క్లాక్‌టవర్ కూడళి, చర్చి సర్కిల్, పాత బస్టాండు, చాబాల రోడ్డు, కవితా సర్కిల్, గుంతకల్లు రోడ్డు తదితర ప్రాంతాల్లో తోపుడుబండ్లు, ఆటోల్లో పండ్లు, కూరగాయలు విక్రయించే వ్యాపారులు చాలా మంది తమ తోపుడు బండ్లు, ఆటోలను ప్రధాన రోడ్లపైకి తెచ్చి ఇష్టారాజ ్యంగా వాపారాలు చేసుకొంటుండటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అడిగేవారు లేరని నూటికి 90శాతం మంది తోపుడుబండ్లు, ఆటోల వ్యాపారులు రోడ్డుకు అడ్డంగా బండ్లు, ఆటోలను పెడుతుండటంతో ప్రతినిత్యం ట్రాఫిక్ స్తంభించిపోతోంది. రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకునేవారు, తోపుడుబండ్ల వ్యాపారుల నుండి సుంకం వసూళు చేసుకునే మేజర్ గ్రామ పంచాయతీ రోడ్డుకు అడ్డంగా, ఇష్టారాజ్యంగా వారు తమ బండ్లను పెట్టి వ్యాపారాలు చేసుకొంటున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఎవరేమైతే మాకేంటి అన్నట్టు పోలీసులు వ్యవహరిస్తున్నారు. కనీసం ప్రతి సోమవారం జరిగే సంత రోజైనా ఒకరిద్దరు కానిస్టేబుళ్లను క్లాక్ టవర్ తదితర ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణకు నియమించలేని పరిస్థితులు విమర్శలకు తావిస్తోంది.

శాంతిభద్రతల పర్యవేక్షణతోపాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కూడా పోలీసుల విధిలో భాగమని ఉరవకొండ పోలీసులు మర్చిపోతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. తోపుడు బండ్లు, ఆటోలను రోడ్డుకు అడ్డంగా పెట్టి మైకులతో హోరెత్తిస్తూ ఎవరి గురించి పట్టించుకోకుండా అనేక మంది వ్యాపారులు ఇష్టారాజ్యంగా పండ్లు, కూరగాయలు, ఇతరత్రా వస్తువులను అమ్ముకొంటుంటారని ఎన్నిమార్లు హారన్ కొట్టినా వాహనాలు వెళ్లడానికి దారి కూడా ఇవ్వరని గట్టిగా ప్రశ్నిస్తే ఒకేసారి దాడులకు దిగుతారని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదివరకు పోలీసుశాఖ ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేకంగా పలువురు కానిస్టేబుళ్లను ప్రధాన కూడళ్లలో పర్యవేక్షణకు నియమించేదని గత కొన్ని నెలలుగా కనీసం ఒక్క కానిస్టేబుల్ కూడా కనిపించరని దీంతో ఇష్టారాజ్యం కొనసాగుతోందన్నారు. సబ్ డివిజనల్, జిల్లా పోలీసు ఉన్నతాధికారులైనా స్పందించి ఉరవకొండలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పట్టిష్ట చర్యలు చేపట్టాల్సి ఉంది.

## విద్యార్థులకు వీరశైవ ప్రతిభా పురస్కారాలు



ప్రోత్సాహకాలు అందుకున్న విద్యార్థులతో ఉత్తరాధికారి, ఇతర పెద్దలు

**ఉరవకొండ, మే 26 ప్రభాతవార్త**

విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకొని చదివితే మంచి ఫలితాలు సాధిస్తారని ఉరవకొండ గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి జగద్గురు డా॥కరిబసవరాజేంద్రస్వామి అన్నారు.

10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వీరశైవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం ఆదివారం పట్టణంలోని స్థానిక వీరశైవ కళ్యాణ మండపంలో కె.మల్లికార్జున అధ్యక్షతన జరుగగా ఉత్తరాధికారితోపాటు వీరశైవ లింగాయత్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దండిన శివానంద, జంగమ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుడి బండయ్య, అమ్మ తొలిదైవం వ్యవస్థాపక అధ్యక్షులు పాటిల్ రాజశేఖర్ తదితరులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన 17 మంది విద్యార్థులకు ఉత్తరాధికారి చేతుల మీదుగా 1,500 రూపాయల ప్రోత్సాహక నగదు బహుమతితోపాటు షీల్డు, సర్టిఫికేట్, మెడల్‌ను బహుకరించారు.

ఈ సందర్భంగా ఉత్తరాధికారి జగద్గురు డా॥కరిబసవ రాజేంద్రస్వామి మాట్లాడుతూ విద్య విజ్ఞానంతోపాటు వివేకం, మంచి-చెడు మధ్య తేడాను తెలియజేస్తుందన్నారు. విద్యార్థులు ప్రతి చిన్న అవకాశాన్ని అందిపుచ్చుకొని జీవితంలో రాణించడానికి ఇతరులకు స్ఫూర్తిగా నిలవడానికి ప్రయత్నించాలన్నారు. వీరశైవ సమాజం విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రతి ఏడాది ప్రతిభా పురస్కారాలను అందిస్తుండటం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం స్థానిక నాయకులు చంద్రిక మల్లికార్జున, వెలిగొండ గంగాధర్, శంకర్‌గౌడ్, పి.నిరంజన్‌గౌడ్, నాగన్నగౌడ్, మోపిడి చంద్రశేఖర్, దేశాయి వీరేష్, ఎర్రిస్వామి, రవి, గుంతకల్లు వీరశైవ లింగాయత్ జంగమ సంక్షేమ సంఘం నాయకులు నటరాజ్, మోహన్‌బాబు, ఓంకార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌తో చర్చించిన తరువాత నీరు పారేలా చర్యలు

**-నిలిచిపోయిన వంకనీటి పరిశీలనలో పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్**




జాతీయ రహదారి పక్కన నిలిచిపోయిన నీటిని పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్

**ఉరవకొండ, మే 26 ప్రభాతవార్త**

తహశీల్దార్‌తో చర్చించి మ్యాప్‌లను పరిశీలించిన అనంతరం వంకనీరు ఇదివరకటి తరహాతో ముందుకు పారేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ అన్నారు. ప్రైవేటు స్థలం యజమానులు వంకనీరు ముందుకు పారకుండా అడ్డువేయడంతో ఇళ్లు, రెస్టారెంట్, బొంగుల వ్యాపార సముదాయంలోకి నీరు చేరి స్థానికులు ఇబ్బందులు పడుతున్నా పంచాయతీ, రెవిన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని 'వార్త'లో 'నీట మునిగిన హమాలీ కాలనీ పరిసరాలు..!' అన్న శీర్షికన ప్రత్యేక కదజనం వెలువడటంతో పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ స్పందించారు. ఆదివారం ఉదయం ఆయన మేస్త్రీలతోపాటు బైపాస్‌లో జాతీయ రహదారి పక్కన ఎక్కడివక్కడే నిలిచిపోయిన వంక నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎ.గౌస్‌సాహెబ్ మాట్లాడుతూ వంకలు, వాగులు తదితరాలు రెవిన్యూ పరిధిలోకి వస్తాయని తహశీల్దార్‌తో చర్చించి సదరు వంకకు సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించిన అనంతరం తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

# పెరుగుతున్న కరోనా కొత్త కేసులు

## ఆరోగ్యమంత్రిత్వశాఖ కీలక ఆదేశాలు!

**న్యూఢిల్లీ, మే 26:** సింగపూర్‌తోపాటు ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో కొవిడ్ కొత్త కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో కొత్త వైరస్ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రస్తుతం వారంరోజులపాటు దేశంలోని వివిధరాష్ట్రాల్లో ర్యాండమ్‌గా శాంపిల్స్ తీసుకుని సర్వే చేపట్టనున్నారు. మారిన కొవిడ్ స్వరూపం కారణంగా ప్రమాదం, ఆందోళన కలిగించే విషయంకాదని ఆరోగ్య శాఖ మంత్రిత్వ శాఖకు చెందిన అధికారులతోపాటు నిపుణలు పేర్కొంటున్నారు.ప్రస్తుతం జూన్ రెండో వారం లో జరిగే ర్యాండమ్ శాంపిల్ సర్వే నివేదిక ఆధారంగా తర్వాత వ్యూహాన్ని రూపొందిం చనున్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖలో జరిగిన కీలక సమావేశంలో కొవిడ్ మారిన రూపంద్వారా ప్రభావితమైన రోగులు, రాష్ట్రాలపై చర్చించారు. సమాచారం మేరకు.. కెపి.1, కెపి.2, వేరింట్లకు సంబంధించి 325 వెలుగు లోకి వచ్చాయి. ఇందులో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 34 కెపి.1 వేరియంట్ కేసులు నమోదయ్యాయి. ఇందులో అత్యధికంగా బెంగాల్‌లో 23 కేసులు రికార్డయ్యాయి. మహారాష్ట్రలో నాలుగు, గుజరాత్, రాజస్థాన్‌లో ఇద్దరికి సోకినట్లు



గుర్తించారు. కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ డేటా ప్రకారం.. గోవా, హర్యానా, ఉత్త రాఖండ్‌లో కొత్త వేరియంట్ కేసులు ఒక్కొక్కటి చొప్పున నమోదయ్యాయి. ఇక దేశంలో ఇప్పటి వరకు సుమారు 290 కెపి.2 వేరియంట్ కేసులు నమోదవగా.. ఇందులో మహారాష్ట్రలోనే 148 కేసులు నమోదయ్యాయి.

పశ్చిమ బెంగాల్‌లో 36, రాజస్థాన్‌లో 21, గుజరాత్‌లో 23, ఉత్తరాఖండ్‌లో 16, గోవాలో 12, ఒడిశాలో 17, ఉత్తరప్రదేశ్‌లో 8, కర్ణాటకలో 4, హర్యానాలో 3, హర్యానాలో 3, మధ్యప్రదేశ్, ఢిల్లీలో ఒక్కొక్కటి చొప్పున కేసులు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా కొత్త వేరియంట్లు, సబ్ వేరియంట్లపై నిఘా వేసేందుకు ర్యాండమైజ్ శాంపిల్స్ సర్వే సేకరించాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదేశించింది. అధికా రులు తెలిపిన వివరాల ప్రకారం.. కేసులు నమోదైన రాష్ట్రాల్లో రాబోయే రెండు వారాల పాటు ఇంటెన్సివ్ మానిటరింగ్‌తోపాటు శాంపిల్స్ సేకరించాలని చెప్పింది. అయితే, వేరియంట్లతో ప్రమాదమేమీ లేకపోయినప్పటికీ.. కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ పరిస్థితిని నిశితంగా గమనిస్తుందని సంబంధితశాఖ సీనియర్ అధికా రులు తెలిపారు. మరోవైపు డాక్టర్ ఎన్‌కె అరోరా కొత్త కేసులతో భయ పడాల్సిన అవసరం ఏమీ లేదని పేర్కొం టున్నారు. వివిధ ప్రాంతాల్లో నమోదవుతున్న కేసులను పరిగణనలోకి తీసుకొని ర్యాండమ్ శాంపిల్ సర్వేకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కేసులు నమో దైన ప్రాంతాలను పర్యవేక్షిస్తున్నామని.. ప్రజ లంతా ఆరోగ్యంగా ఉన్నారన్నారు.

03ATP26_03ATP26.qxd 26-05-2024 PM 10:49 Page 1



## పలు శుభకార్యాల్లో పాల్గొన్న మడకశిర టిడిపి ముఖ్య నేతలు



టిడిపి ముఖ్యనేతలను సన్మానిస్తున్న దృశ్యం

**అమరాపురం, మే 26 ప్రభాతవార్త**

మండలంలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాల్లో మడకశిర టిడిపి ఇన్‌చార్జ్, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి, మడకశిర ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ రాజు పాల్గొన్నారు. మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గౌడనకుంట జయరామప్ప అన్న సిద్దరామప్ప కుమార్తె నళినిలోకేష్ శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు. అదేవిధంగా మాజీ ఎంపిపి కృష్ణమూర్తి తనయుడు ఏఆర్ఎస్ఐ విష్ణుప్రతాప్ నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్నారు. అమరాపురం వార్డు మెంబర్ నిషార్ సోదరుని వివాహంలో పాల్గొన్నారు. బసవనపల్లి నాయకుడు శ్రీరామ్ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, మాజీ జెడ్‌పిటిసి నరసింహమూర్తి, మండల కన్వీనర్ గణేష్, మాజీ కన్వీనర్ శివరుద్రప్ప, మండల ప్రధాన కార్యదర్శి గుడిబండ కన్వీనర్ మదనకుంటప్ప, టిడిపి ముఖ్యనాయకులు సన్నలింగప్ప, మద్దనకుంట రఘు, అగ్రహారం నవీన్‌కుమార్, మాజీ సర్పంచు విశ్వేశ్వర, యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు నాగరాజు, రాష్ట్ర దాసరి సాధికారిక సభ్యులు దాసరి రవి, నిరంజన్, హలుకూరు నాగరాజు, మద్దనకుంట యంజారప్ప, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు చెన్నప్ప, మాజీ సర్పంచు కుమార్‌స్వామి, తిప్పయ్య, బంగారు పాల్యం తిప్పేస్వామి, సిద్దేశ్వర, మైనార్టీ నాయకుడు దాదాపీర్, ఈరలింగప్ప, మంజునాథ్, తమ్మడేపల్లి హనుమంతరాయ, శ్రీనివాస్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఓ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



విఆర్ఓ కుటుంబాన్ని పరామర్శిస్తున్న దృశ్యం

**అమరాపురం, మే 26 ప్రభాతవార్త**

అమరాపురం పట్టణానికి చెందిన క్లస్టర్ ఇన్‌చార్జ్ రవికుమార్ సోదరుడు వలస విఆర్ఓ ఓబులేసు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి, మడకశిర ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ రాజు ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, మాజీ జెడ్‌పిటిసి నరసింహమూర్తి, మండల కన్వీనర్ గణేష్, మైనార్టీ నాయకుడు దాదాపీర్, బంగారుపాలెం తిప్పేస్వామి, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు నాగరాజు, సిద్ధేశ్వర, చెన్నప్ప, తదితరులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల ఎన్నికల సరళిపై వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి సమీక్ష



స్థానిక నాయకులతో వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి

**అమరాపురం, మే 26 ప్రభాతవార్త**

మండలంలోని వలస, వి.అగ్రహారం, తమ్మడేపల్లి గ్రామ పంచాయతీల్లోని ముఖ్య నాయకులతో మడకశిర నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈర లక్కప్ప ఎన్నికల సరళిపై ఆదివారం చర్చించారు. వలస గ్రామంలో స్థానిక సర్పంచు హితేంద్ర, సీనియర్ నాయకులు నాగేంద్రప్ప, ఉపసర్పంచు, వార్డు మెంబర్లు ముఖ్య నాయకులతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు తమ పార్టీ విజయానికి సోపానమన్నారు. ప్రతి కుటుంబానికి జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందడం ద్వారానే తమ విజయం ఖాయమన్నారు. ఎన్నికల సమయంలో కష్టపడిన నాయకులు, కార్యకర్తలను ఆయన అభినందించారు. గ్రామాల వారిగా ఓటింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు.

## కంచిసముద్రంలో కార్డెన్‌సెర్చ్



సోదాలు నిర్వహిస్తున్న పోలీసులు

**లేపాక్షి, మే 26 ప్రభాతవార్త**

మండలంలోని కంచిసముద్రం గ్రామంలో ఆదివారం హిందూపురం రూరల్ సిఐ ఈరన్న ఆధ్వర్యంలో కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు గ్రామంలో పలు ఇళ్లలో సోదాలు నిర్వహించారు. ఎన్నికల కౌంటింగ్‌ను దృష్టిలో వుంచుకుని కార్డెన్‌సెర్చ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి ఎస్ఐ గోపి, పోలీసులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం



విద్యార్థులతో పుస్తకాలు చదివిస్తున్న దృశ్యం

**లేపాక్షి, మే 26 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షి గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని జూన్ 7వతేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి జయసింహ రాజు తెలిపారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో పిల్లలకు పుస్తక పఠనం, కథలు చెప్పించడం, చదివించడం, పుస్తక సమీక్ష, చిత్రలేఖనం, స్పోకెన్ ఇంగ్లీష్, కవితలు, సులువుగా గణితం నేర్పిడం, డ్యాన్స్, చదరంగం, యోగా, క్యారమ్స్, తదితర వాటిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## వెంకటరమణపల్లిలో పోలీసుల కార్డెన్ సెర్చ్



గడ్డివాములలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు,

**గోరంట్ల మే 26 ప్రభాతవార్త**

గోరంట్ల మండల పరిధిలో సమస్యాత్మకంగా ఉన్న వెంకటరమణపల్లి గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సత్యసాయి జిల్లా ఎస్పి మాధవరెడ్డి పెనుకొండ డిఎస్పి బాజీజాన్ సైదా ఆదేశాల మేరకు సిఐ సుబ్బారాయుడు ఆధ్వర్యంలలో ఆదివారం ఉదయం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో అనుమానితుల ఇళ్ళలో మరియు గడ్డివాములులలో విస్తృతంగా తనిఖీలు చేశారు. అలాగే గ్రామంలో సరైన పత్రాలు లేని మోటార్ సైకిళ్లను సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ జరుగు సమయంలో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన రెచ్చగొట్లే విధంగా ప్రవర్తించిన చర్యలు తప్పవని సిఐ తెలిపారు. ఈ విస్తృత తనిఖీలలో సిఐ సుబ్బరాయుడు మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించేందుకు రైతు సంఘం నాయకులు

**- ఉపాధి కూలీలను పరామర్శించనున్న రైతు సంఘం నాయకులు**



కూలీలతో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

**ధర్మవరం, మే 26 ప్రభాతవార్త**

ధర్మవరం మండలంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించేందుకు రైతు సంఘం నాయకులు క్షేత్రస్థాయికి వెళ్లి కూలీలతో కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకునే ప్రయత్నం ప్రారంభించారు. గత ఐదు రోజులుగా వార్తా దినపత్రికలో వచ్చిన కథనాలను చూసి ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకోవడమే కాకుండా ఉపాధి సిబ్బంది అక్రమాలను కూడా తెలుసుకొని జిల్లా అధికారులు దృష్టికి సమస్యలు తీసుకువెళ్లి ఉపాధి కూలీలకు న్యాయం చేసే దిశగా ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు రైతు సంఘం నాయకులు జంగాలపల్లి పెద్దన్న తెలిపారు. ధర్మవరం మండలంలోని అన్ని పంచాయితీలలో ఉపాధిహామీ కూలీలను కలిసి వారి ఇబ్బందులను తెలుసుకోవడమే కాకుండా ఉపాధి సిబ్బంది పనితీరు, వారు చేస్తున్న అక్రమాలు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జెవి రమణ, జంగమన్న తదితరులు పాల్గొన్నారు.

## సప్పలమ్మ దేవాలయానికి విరాళం



విరాళం అందచేస్తున్న దృశ్యం

**లేపాక్షి, మే 26 ప్రభాతవార్త**

మండలంలోని సి.వెంకటాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సప్పలమ్మ దేవాలయం నిర్మాణానికి బిసలమానేపల్లి గ్రామానికి చెందిన బిఎన్ ప్రకాష్ కుటుంబసభ్యులు 71 వేల రూపాయలను విరాళంగా అందచేశారు. ఈ సందర్భంగా వెంకటాపురం గ్రామస్తులు వారి కుటుంబసభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఎన్ ప్రభాకర్, వెంకటరెడ్డి, నారాయణస్వామి, మూర్తి, శివప్ప, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లు అరికట్టడంలో జిల్లా విద్యాశాఖ అధికారి విఫలం




సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ

**పుట్టపర్తి రూరల్ మే 26 ప్రభాతవార్త**

ముందస్తు అడ్మిషన్లు ప్రచారాలు అరికట్టడంలో జిల్లా విద్యాశాఖ అధికారి పూర్తిగా విఫలమైందని కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు బహిరంగంగా అడ్మిషన్ల హోల్డింగ్ రూపంలో ప్రచారాలు క్యాంపియన్లు చేస్తున్నప్పటికీ జిల్లా విద్యాశాఖ యంత్రాంగం పట్టించుకోవడం లేదని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్ నామాల నాగార్జున, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పవన్ తెలిపారు. వారు ఆదివారం విలేఖరులతో మాట్లాడుతూ ప్రధానంగా జిల్లాలో ఉండే కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల్లో అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికి పెడచెవిన పెట్టి విచ్చలవిడిగా పాఠశాలలపై ఏ మాత్రం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటనీ తెలిపారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ యంత్రాంగం శ్రీసత్యసాయి జిల్లాలో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో పాఠ్యపుస్తకాల విక్రయం అడ్డుకొని ముందస్తు ప్రచారాలు అడ్మిషన్లు నిర్వహించే పాఠశాలలపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.

## కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

**బెలుగుప్ప, మే 26 ప్రభాతవార్త**



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

మండల పరిధిలో తగ్గపర్తి, బెలుగుప్పలలో ఉరవకొండ సిఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ శివ, బిఎస్ఎఫ్ పోలీసులతో పాటు తమ సిబ్బందిని కలుపుకుని కవాతు నిర్వహించారు. ఉరవకొండ రూరల్ సిఐ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. గ్రామాలలో జూన్ 4వ తేదిన వచ్చే కౌంటింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 144 సెక్షన్ అమలులో ఉందని, కావున 2 కంటే ఎక్కువ మంది గుమి కూడి ఉండరాదని, ఎవరు గెలిచినా కూడా టపాసులుకానీ, బాణాసంచాలు కానీ పేల్చకుండా, ఉత్సాహంగా పాల్గొనడం కానీ చేయరాదని గ్రామ ప్రజలకు తెలియజేశారు.

## రౌడీ షీటర్లకు ముందస్తు హెచ్చరిక

**- కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో సీఐ ఆంజినేయులు, ఎస్సై వెంకటేశ్వర్లు**



గ్రామస్తులతో మాట్లాడుతున్న పోలీసులు

**చెన్నేకొత్తపల్లి, మే 26 ప్రభాతవార్త**

ఎన్నికల ఫలితాల నాటికి గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు జాగ్రత్తగా మండల పరిధిలోని, రౌడీ షీటర్లకు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. ఆదివారం ఉన్నతాధికారులు ఉత్తర్వుల మేరకు రామగిరి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఆంజినేయులు, చెన్నేకొత్తపల్లి మండల సబ్ ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది అలాగే ఎపిఎస్‌పి వారితో కలిసి దామాజిపల్లి గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కల ట్రబుల్ మాంగర్స్ ఇళ్లు, పాత లిక్కర్ కేసులలో ఉన్న వారి ఇళ్లు సోదాలు నిర్వహించారు. వారికి గట్టిగా హెచ్చరించడం జరిగింది. అలాగే గ్రామంలో వాహనాల యొక్క రికార్డులు కూడా తనిఖీ చేసి గ్రామంలో 05 ద్విచక్ర వాహనాలు సీజ్ చేశారు. గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజలతో ముచ్చటించి రాబోయే రోజులలో గ్రామంలో శాంతి భద్రతలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా బ్రతకాలని మరొక విధంగా చేసినట్లైతే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయి అని రామగిరి సిఐ ఆంజినేయులు, చెన్నేకొత్తపల్లి సబ్ ఇన్స్‌పెక్టర్ పి.వెంకటేశ్వర్లు గ్రామ ప్రజలకు హెచ్చరించారు.

## రైతులకు రుణాలు వెంటనే మాఫీ చేయాలి

**- ఏపి రైతు సంఘం నాయకులు జెవి.రమణ**



**ధర్మవరం రూరల్, మే 26 ప్రభాతవార్త**

జిల్లాలో ఉన్న రైతులకు రుణాలను వెంటనే మాఫీ చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి జెవి.రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం 27న శ్రీ సత్యసాయి జిల్లాలోని ప్రతి రైతుకు పూర్తిగా రుణమాఫీలు చేయాలని, అన్ని రకాల విత్తనాలను ఎరువులను 90 శాతం సబ్సిడితో రైతులకు అందించాలని, జిల్లాలో కరువు సహాయ చర్యలు వెంటనే చేపట్టాలని పశువులకు పశుగ్రామం ఏర్పాటుతోపాటు బ్యాంకులలో స్కేల్ ఆఫ్ ఫైనాన్స ప్రకారం రైతులకు రుణాలు ఇవ్వాలని, బ్యాంకులో వడ్డీలు మాత్రమే జమ చేయించుకొని, రైతు రుణాలను రీ షెడ్యూల్ చేసేలా చర్యలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. భూ రీ సర్వేలను రద్దు చేసి రైతుల పాసుబుక్కులలో ఉన్న కొలతలు ప్రకారం వారికి 1బి అడంగల్ ప్రకారం బ్యాంకులలో రుణాలు ఇవ్వాలని రైతుల సమస్యలను తదితర డిమాండ్లతో కూడిన జిల్లాలోని రైతులకు కలుపుకొని, ప్రతి మండలంలోని తహశీల్దార్‌లకి వినతిపత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని రైతులు ఆయా మండలాల్లో అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## చిన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

**- చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె.మహేంద్ర**



వైద్య చికిత్సలు అందజేస్తున్న డాక్టర్

**ధర్మవరం రూరల్, మే 26 ప్రభాతవార్త**

చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేకమైన శ్రద్ధను కనపర్చాలని చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె.మహేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పుట్టపర్తి రోడ్ సాయి నగర్‌లో గల స్పందన ఆసుపత్రిలో ఉచిత శిబిరంను డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియాలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ మహేంద్ర మాట్లాడుతూ.. పిల్లల్లో జ్వరము విషజ్వరాలు, దగ్గు, ఊపిరితిత్తుల సమస్యలు, కడుపునొప్పి, మలేరియా, టైఫాయిడ్, న్యూమోనియా, పచ్చకామర్లు, బేదులు మెదడు వాపు వ్యాధి మొదలగు జబ్బుల పట్ల జాగ్రత్తలు తప్పని సరి ఉండాలని తెలిపారు. వీటిన్నింటికీ ప్రభుత్వ పథకాల ద్వారా ఉచితంగా అడ్మిషన్ చేసుకొని వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఎండకాలం, వానాకాలం, చలికాలం పట్ల పిల్లలకు వైద్యులు సలహాలు మేరకు ఆహారంతోపాటు తగిన భద్రత కూడా ఉండాలని తెలిపారు. డాక్టర్ బషీర్ మాట్లాడుతూ.. పేద ప్రజల కొరకు స్పందన ఆసుపత్రిలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ శిభిరంలో 63 మంది చిన్న పిల్లలు ఈ శిభి రాన్ని ఉపయోగించుకోవడం వారి ఆరోగ్యానికి శ్రీకారం అవుతుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజర్ బాబా, దిల్దార్, నర్సులు పాల్గొన్నారు.

## ధర్మవరం డిపోకు కొత్త సూపర్ లగ్జరీ బస్సులు

**- ఆర్టిసి డిపో మేనేజర్ సత్యనారాయణ**

**ధర్మవరం రూరల్, మే 26 ప్రభాతవార్త**



ధర్మవరం ఆర్టిసి డిపోకు 4 కొత్త సూపర్ లగ్జరీ బస్సులు ఇటీవలో రావడం జరిగిందని ఆర్టిసి డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రయాణికుల తాత్కాలిక అవసరాల దృష్ట్యా, బిహెచ్ఈఎల్‌కు, సికింద్రాబాద్‌కు, హైదరాబాద్‌కు పంపడం జరుగుతుందని తెలిపారు. మరొక బస్సు శని, ఆదివారాల్లో ప్రత్యేక దూర ప్రాంతాలకు పంపడం జరుగుతుందని తెలిపారు. జులై నెలలో 25 బస్సులు జిల్లాకు రానున్నాయని, అదే విధంగా కొత్త బస్సులు కూడా ధర్మావరం డిపోకు రానున్నాయని తెలిపారు. ప్రయాణికుల సుఖ ప్రయాణము కొరకు కొత్త బస్సులు ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ధర్మారం డిపో నుంచి అనేక బస్సులు వివిధ దూర ప్రాంతాలకు, జిల్లాలలో సర్వీసులు నడుస్తున్నాయని, ప్రయాణికులకు ఎక్కడ ఏదైనా సమస్య ఎదురైతే ధర్మవరం డిపో కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ప్రయాణికుల సంక్షేమమే మా ఆర్టిసి ధ్యేయమని వారు తెలిపారు.

## లూజ్ పెట్రోల్ అమ్మితే చర్యలు : ఎస్ఐ వీరేష్

**అగళి, మే 26 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల అనంతరం జరిగిన హింసాత్మక సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా ఎలక్షన్ కమిషన్ లూస్ పెట్రోల్ అమ్మకూడదని నిషేదాజ్ఞలు విధించింది. మాచర్ల తదితర ప్రాంతాల్లో పెట్రోల్ బాంబులను విసురుకుంటూ వీరంగం సృష్టించడం, అల్లర్లు సృష్టించడం, ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం లాంటి సంఘటనలు జరిగినందున ఈ నిర్ణయం తీసుకుంది. జూన్ 4వ తేది ఎన్నికల కౌంటింగ్ ఉన్నందున అప్పుడు కూడా ఎలాంటి ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా పల్లెల్లో, కిరాణా షాపులు, ఇతర ప్రాంతాల్లో బాటిల్స్‌లో పెట్రోల్ అమ్మేవారిపై చర్యలు తప్పవని అన్నారు. ఈ విషయం పెట్రోల్ బంకులకు ఆదేశాలు వెలువడ్డాయి. క్యాన్లు, బాటిళ్లలో పెట్రోల్‌ను విక్రయించరాదని బంకులకు కూడా ఆదేశాలు జారీ చేశారని, ఎస్ఐ తెలిపారు.

## ప్రజల ఆరోగ్యానికి హానికరంగా హోటల్లలో ఆహారం

**- ఇష్టారాజ్యంగా కల్తీ ఆహారం అమ్ముతున్న హోటళ్లు**

**- పట్టించుకోని ఆహార తనిఖీ అధికారులు**



**అనంతపురం రూరల్, మే 26, ప్రభాతవార్త**

అనంతపురం నగర శివారులోని హోటళ్ళలో కల్తీ ఆహారంతో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. కల్తీ ఆహారంతో ప్రజల ఆరోగ్యాలు పాడవుతున్నా కూడా ఆహార తనిఖీ అధికారులు తమకేమి పట్టనట్టుగా ఆ వైపే చూడడం లేదు. తనిఖీలు నిర్వహించిన దాఖలాలు కనిపించడం లేదు. దీంతో హోటల్ యజమానులు రెచ్చిపోయి ఇష్టారాజ్యంగా ఆహార కల్తీలకు పాల్పడుతున్నారు. బళ్లారి బైపాస్ రోడ్డులోని ఓ హోటల్‌లో కల్తీ ఆహారం విషయంతో కస్టమర్లు యాజమాన్యాన్ని నిలదీయగా, నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ కస్టమర్లను నానా దుర్భాషలాడుతూ, సిబ్బందితో కస్టమర్లపై దాడి చేయించారు. ఇప్పటికైనా ఆహార తనిఖీ అధికారులు హోటళ్లలో తనిఖీలు నిర్వహించి, కల్తీ ఆహారాన్ని అరికటి ్ట ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుకుంటున్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వపు విద్యార్థుల బృందం

**బెలుగుప్ప, మే 26 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి 2002-23..10వ తరగతి విద్యార్థులకు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ పూర్వపు విద్యార్థులు రెండు దశాబ్దాల తర్వాత కలుసుకుని ఆనాటి తీపి గుర్తులను ఒకరితో ఒకరు నెమరు వేసుకుంటూ ఆనాటి విషయాలను నెమరువేసుకున్నారు. ఉపాధ్యాయులకు పూలహారాలు, శాలువాలతో సత్కరించారు. ఉపాధ్యాయులు కూడా వారి అల్లరి చేష్టలను గుర్తు చేసుకున్నారు. మండల విద్యాధికారి మల్లారెడ్డి మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులతో కలవడం వల్ల ఎంతో సంతోషంగా ఉందని పాఠశాల అభివృద్ధిలో తమవంతు పాత్ర ఉండాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, వెంకటరమణ, ఉపాధ్యాయులు రామకోటేశ్వరరావు, దస్తగిరి, వెంకటరమణ, వెంకటరామయ్య, వీరన్న, ఉరవకొండ మండల విద్యాధికారి ఈశ్వరప్ప, శంకర్, విశ్రాంత ఉపాధ్యాయుడు వెంకటేషులు, పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రూపానాయక్ తండాలో తాండవిస్తున్న అపరిశుభ్రత



తండాలో ప్రధానరోడ్డు మురికికుంటను తలపిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, మే 26 ప్రభాతవార్త**

వజ్రకరూరు మండల పరిధిలోని రూపానాయక్ తండాలో అపరిశుభ్రత తాండవిస్తోంది. గ్రామంలో రోడ్లపై పేరుకుపోయిన మురుగుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకచోటి నుండి మరొక చోటికి వెళ్లడానికి అడుగులో అడుగులేస్తూ జాగ్రత్తగా వెళ్లాల్సి వస్తోందని చిన్న పొరపాటు జరిగినా కాలుజారి మురుగులో పడిపోవాల్సిందేనని గ్రామస్థులు వాపోతున్నారు. ఎక్కడపడితే అక్కడ మురుగు పేరుకుపోవడంచేత భరించలేని దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బందులు పడాల్సి వస్తోందని అంటున్నారు. పంచాయతీ పెద్దలు, అధికారులు స్పందించి పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు చేపట్టాలని ప్రజలు కొరుతున్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థికి సత్కారం



విద్యార్థికి నగదును అందిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

**కణేకల్లు, మే 26 ప్రభాతవార్త:**

కణేకల్లు మండల పరిధిలోని బ్రహ్మసముద్రం గ్రామానికి చెందిన తనుజ అనే విద్యార్థిని ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 927మార్కులు సాధించింది. ఈ విద్యార్థినికి లయన్స్‌క్లబ్ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి గోపాల్, చాంద్‌బాష, మృత్యుంజయ, బిటి రమేష్, అశోక్, మిల్లు చంద్రశేఖర్‌గుప్తా, శరబన్నగౌడ్, కవిటుమాబు, మహేష్ గౌడ, చంద్రశేఖర్‌రెడ్డి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**గుత్తి, మే 26 ప్రభాతవార్త**

గుత్తి - తాడిపత్రి రహదారి నడుమ ఎంగిలిబండ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. తొండపాడు గ్రామానికి చెందిన రంజిత్‌కుమార్, హరిబాబు, కళ్యాణ్‌లు మోటర్‌సైకిల్‌పై గుత్తికి వస్తుండగా లారీ ఢీ కొంది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన రంజిత్‌కుమార్‌ను చికిత్స నిమిత్తం కర్నూల్‌కు తరలించగా అక్కడ మృతి చెందాడు. మిగిలిన క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ముగిసిన ఉరుసు ఉత్సవాలు

**గుత్తి, మే 26 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలోని కర్నూల్‌రోడ్డులో వెలసిన హజరత్ ఖాజా బందే నవాజ్ గ్రేస్‌దాస్ ఉరుసు మహోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. గత మూడు రోజులుగా జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా దర్గా కమిటీ ఆధ్వర్యంలో జియారత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

04ATP26_04ATP26.qxd 26-05-2024 PM 10:48 Page 1



# భావితరానికి పూర్వవిద్యార్థులు ఆదర్శంగా నిలవాలి

## - గురు కృతజ్ఞాతా మహోత్సవంలో ఉపాధ్యాయులు



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న పూర్వవిద్యార్థులు.



తమకు విద్యనందించిన గురువులతో పూర్వవిద్యార్థులు.

పామిడి, మే 26 ప్రభాతవార్త

భావితరానికి పూర్వవిద్యార్థులు ఆదర్శంగా నిలువాలని ఉపాధ్యాయులు హితబోధ చేశారు. పట్టణంలోని టిసి ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన గురు కృతాజ్ఞతా మహోత్స వాన్ని (పూర్వవిద్యార్థుల అపూర్వ సంగమం) 2002-03 10వ తరగతి విద్యన భ్యశించిన పూర్వవిద్యార్థులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ముందుగా తమకు విద్యనంధించిన ప్రస్తుత, విశ్రాంత ఉపాధ్యాయులు నాగరాజు, జయరాజ్, రామాంజ నేయులు, ఓంకా ర్, సాయికృష్ణ, రామ్మోహన్, అరుణ, చంద్రలీలను పూర్వ విద్యా ర్థులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లా డుతూ పూర్వ విద్యార్థులంతా ఉన్నతమైన స్థానంలో ఉండటం అభినం దించదగ్గ విషయమని వార ంతా భావితరనాకి ఆదర్శంగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను చేపడుతూ దేశాభివృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనా వుం దన్నారు. దాదాపు 20 ఏళ్ళ అనంతరం ఎక్కడెక్కడో స్థిరపడ్డ వారంతా ఒకేచోట కలిసి గురువులైన మమ్మల్ని గుర్తించుకుని ఇలాంటి అహ్లాదకర వాతావరణంలో సన్మానించటం జీవితంలో మరువలేనిదని తమకెంతగానో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రపంచాన్ని శాసించ గలిగిన ఆయుదం చదువు ఒక్కటే అని అటువంటి లక్ష్యం నెరవేరాలంటే విద్యకు ఉన్నటువంటి విలువ గురించి ప్రతి ఒక్కరిలో అవ గాహణ తీసుకురావాలని తెలిపారు. ఇంతటి మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పూర్వవిద్యా ర్థులు పుంజా మురళీ కృష్ణ, శివ, షేక్షావలి, సూరి రావు, విశ్వనాథ్, సూర్యనారాయణలను ఉపాధ్యా యులు అభినంది ంచారు. ప్రభు త్వ పాఠశాలల్లో విద్యనభ్యశించిన తామ ంతా ఉన్నత స్థితిలో ఉన్నామంటూ ఇప్పుడున్న పరిస్థితుల్లో విలువలు మంట గలిసిపోయి చదువు కుంటున్నాము అని కాకుండా చదువుకొ ంటున్నామన్న పరిస్థితి దాపురించిందని పూర్వ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. జీవితంలో పది మందిని బాధపెట్టి ఎదగటం గొప్ప కాదని.. పది మంది బాధను తీర్చి ఎదగటమే గొప్ప అంటూ అలనాడు గురువులు బోధిం చిన నీతి సూక్తులను ఆదర్శంగా తీసుకుని వివిద రంగాల్లో స్థిరపడిన మేమంతా ముందుకు సాగుతున్నామని వివరించారు. పూర్వవిద్యార్థులంతా తమ కుటుంబ సభ్యులతో పెద్దఎత్తున పూర్వవిద్యార్థుల అపూర్వ సంగమం కార్యక్రమానికి హాజరు కావటంతో టిసి ఉన్నత పాఠశా లలో పండుగ వాతవరణాన్ని తలపించింది. ఈకార ్యక్రమంలో వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ పూర్వవిద్యార్థులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

## - గురువులను ఘనంగా సన్మానించిన పూర్వపు విద్యార్థులు



పూర్వ విద్యార్థులు ఒకే చోట కలిసిన దృశ్యం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు



తమకు విద్యా బుద్దులు నేర్పిన గురువులతో విద్యార్థులు

శింగనమల, మే 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఆది వారం 2004-05 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థుల అపూర్వ కలయికను నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్యా బు ద్దులు నేర్పిన లక్ష్మిరెడ్డి (గణితం), చంద్రశేఖర్ (తెలుగు), దివా కర్‌రెడ్డి (సోషియల్), వెంకట ప్రసాద్ (సైన్స్) గురువులను శాలువా కప్పి పూల బొకేను అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ.. తాము చదివిన ఈ పాఠశాలకు తమవంతుగా కంప్యూటర్‌ను ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2004-05 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు 73 మంది పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలతో జనం విలవిల

## - అధికారులు స్పందించి సత్వర చర్యలు చేపట్టాలి - సోముల ప్రకాష్



అధికారులకు వినతిపత్రం అందచేస్తున్న సోముల ప్రకాష్

ముదిగుబ్బ, మే 26 ప్రభాతవార్త

గత రెండు రోజులుగా మండల కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో శనివారం ఉదయం నుండి రాత్రి 8 గంటల వరకు విద్యుత్ కోతలతో అదేవిధంగా ఆదివారం ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటలకు విద్యుత్ కోతలు విధించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సోముల ప్రకాష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ విద్యుత్ కోతలతో వృద్ధులు, చిన్నారులు ఉక్కపోతకు గురవుతు న్నారని అంతేకాకుండా రైతులు సాగుచేస్తున్న పంటలు సైతం ఎండ పోతు న్నాయని అంతేకాకుండా విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో విద్యుత్ మోటర్లు కాలిపోతున్నాయని ప్రస్తుత పరిస్థితుల్లో కాలిపోతున్న మోటర్లను మరమ్మతులు చేయించుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యుత్ సబ్‌స్టే షన్లకు సరఫరా అయ్యే మెయిన్ లైన్ ఏమై నా అంతరాయం ఏర్పడితే విద్యుత్ లైన్లు నవీకరించిన, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపట్టినా, ఏవైనా విద్యుత్ లోపాలు వున్నా విద్యుత్ సరఫరా నిలిపివేయాల్సి వస్తే ముందుగానే నప్రజలకు సమాచారం ఇవ్వడం ఆనవాయితీ. అయితే రెండు రోజులుగా ఎటువంటి సమాచారం లేకుండా ఇలా సరఫరా నిలిచిపోవడం అందరిని ఇబ్బందులకు గురిచే స్తోందని ఆయన పేర్కొన్నారు.

ఈ విద్యుత్ అంతరాయానికి అధికారులే కారణమని ప్రస్తుతం ముదిగుబ్బ సబ్‌స్టే షన్‌కు ఏఇ లేకపోవడం ఇక్కడి ఇబ్బందులకు గురిచేస్తున్నా రన్నారు. వేసవిలో ఇలాంటి విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అంతే కాకుండా కొద్దిపాటి వర్షం వచ్చినా, గాలులు వీచినా వెంటనే విద్యుత్ సరఫరా నిలిచిపోవడం పరిపాటి అవుతోందన్నారు. అధికారుల నుండి సమా చారం తెలుసుకోవాలంటే వారి ఫోన్లు స్విచ్ ఆఫ్‌లో వుంటాయని అధికా రులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుని విద్యుత్ సరఫరా నిరంతరంగా సాగేలా చర్యలు తీసుకో వాలని ఆయన సూచించారు.

# బలిజ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



విద్యార్థికి ప్రతిభా పురస్కారం అందచేస్తున్న రాయలసీమ బలిజ మహాసంఘం కార్యవర్గసభ్యులు



హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

అనంతపురం ఓల్డ్‌టౌన్, మే 26 ప్రభాతవార్త

రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వర్యంలో 2024 పదవ తరగతి ఫలితాల్లో 550పైగా మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన 110 మంది బలిజ విద్యార్థులకు నగదు ప్రోత్సా హకంతో పాటు ప్రతిభా పురస్కా రాల ను అందచేశారు. ఆదివారం అనంత పురం నగరంలోని శ్రీనివాస నగర్‌లో వున్న బాలాజీ ప్రార్థనామం దిరం సమావేశ మందిరంలో అనంతపురం ఉమ్మడి జిల్లాకు చెందిన 110 మంది బలిజ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా సంఘం అధ్య క్షులు మున్నానగర్ శంకరయ్య మాట్లాడుతూ అనంతపురం ఉమ్మడి జిల్లాకు చెందిన విద్యార్థులకు సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందచే యడం ఆన వాయితీగా వస్తోందని అదే ఆనవాయితీని కొనసా గిస్తూ ఈ ఏడాది కూడా 110 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కా రాలను అందచేశా మని పేర్కొన్నారు. అనంతరం విద్యా ర్థులకు వారి తల్లిదండ్రులకు భోజన వసతిని కల్పించారు. ఈ కార్యక్ర మంలో రాయలసీమ బలిజ మహా సంఘం గౌర వాధ్యక్షులు బళ్లారి వెంకట రా ముడు, మాజీ అధ్యక్షులు పాము రాయి వెం కటేష్, యువత అధ్యక్షులు మున్నానగర్ రమేష్, కోశాధికారి కోనేటి సాయి ప్రసాద్, కార్యదర్శి విజయభాస్కర్, ఇతర కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపు 12వ రోజు కార్యక్రమాలు



సమ్మర్ క్యాంపులో విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, మే 26 ప్రభాతవార్త

జిల్లా గ్రంథాలయ సంస్థ, అనంతపురం జిల్లా కేంద్ర గ్రం థాలయ అనంతపురంలో సంస్థ కార్యదర్శి రమ ఆధ్వర్యంలో ఉచి త వేసవి శిక్షణ శిభిరము 12వ రోజు కార్యక్ర మాలు 8:00నుంచి 8:45 యోగ, 8:45 నుంచి 9:30 డ్రాయింగ్ కంపిటీషన్, 9:30 నుంచి 10:00 కథలు, పద్యాలు చెప్పడం, 10:00 నుంచి 10:10 విరామం, 10:10 నుంచి 11:00 పుస్తక పఠనం, 11:00 నుంచి 11:30 డ్యాన్స్ రమేష్ అకాడమీ ఈ కార్యక్రమంలో, కార్య దర్శి పి.రమ, సహాయ గ్రంథాలయ అధి కారి ఇంతియాజ్ అహ్మద్, కావేరి, నాగమణి ఉజ్జినేస్వారి, తదితరులు పాల్గొన్నారు.

43 మంది విద్యా ర్థులు హాజరు అయినారు. ఈ రోజు సమ్మర్ క్యాంపులో రిసోర్స్ పర్సన్స్ ఎం.వెం కటేషప్ప, రమేష్, మహేష్, అలాగే విద్యార్థులు వారి తల్లి దండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాని విజయవంతం చేశారు.

# వక్ఫ్ సంస్థలు ఫారం-42ను పాటించడం తప్పనిసరి

బళ్లారి, మే26, ప్రభాతవార్త; జిల్లాలోని అన్ని వక్ ్ఫ సంస్థలు రాష్ట్ర వక్ ్ఫ మండలి బైలా నిబంధనల ప్రకారం నడుచుకోవాలని జిల్లా వక్ ్ఫ అధికారి సయ్యద్‌ఉమ్మేర్‌అహ్మద్ తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వక్ ్ఫ మండలిలో నమోదైన సంస్థలు హైకోర్టు న్యాయస్థానం 2024 ఏప్రిల్ 23వ తేదీన జారీ చేసిన ఆదేశం మేరకు బైలా నియమావళిని పాటించాలని తెలిపిందని, ఇప్పటివరకు బైలాను పాటించని జిల్లాలోని వక్ ్ఫ సంస్థలు తప్పనిసరిగా రాష్ట్ర వక్ ్ఫ మండలి బైలాను యదావిధిగా తమ కార్యకలాపాల్లో పాటించాలని, దీనికి సంబంధించి దాఖలాలతో జిల్లా వక్ ్ఫ కార్యాలయానికి త్వరితగతిన సంప్రదించాలని ప్రకటనలో కోరారు.

# అసాంఘిక శక్తుల ఏరివేతే లక్ష్యంగా విస్తృత తనిఖీలు

## - జిల్లా ఎస్పి మాధవరెడ్డి



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

పుట్టపర్తి రూరల్ మే 26 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లాలో అసాంఘిక శక్తుల ఏరివేతే లక్ష్యంగా కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పి మాధవరెడ్డి తెలిజేశారు. ఆదివారం ఉదయం జిల్లా వ్యాప్తంగా సమస్యాత్మకమైన గ్రామాల్లో పోలీస్ అధికారులు సిబ్బంది కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సమస్యాత్మకమైన ప్రాంతలలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా దాచి వుంచిన ఆయుధాలు పేలుడు పదార్థాలు, బాణాసంచా, పెట్రోలు, డీజిల్ పత్రాలు లేని అనుమానిత వాహనాలను సీజ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని అన్ని సబ్ డివిజన్‌లో సిఐలు, ఎస్సైలు సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. ఎన్నికల కౌంటింగ్ సమయంలో తర్వాత కూడా జిల్లాలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా శాంతిభద్రతలను పరిరక్షించే ఉద్దేశంతో చట్టవ్యతిరేక కార్యకలాపాలు అణచివేసి, అసాంఘిక శక్తుల ఏరివేతే లక్ష్యంగా జిల్లాలోని సమస్యాత్మక గ్రామాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించా రు. ఎన్నికల కౌంటింగ్ వరకు నిరంతరం అనుమానిత ప్రాంతాలలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. జిల్లాలలో ఎక్కడా బాణాసంచా విక్రయి ంచరాదని పెట్రోల్ బంక్ సిబ్బంది యజమానులు విడిగా బాటిల్స్‌లోగాని క్యాన్‌లలో గాని పెట్రోల్ డీజిల్ లను నింపరాదని పోలీసులు హెచ్చరిం చారు. ఎవరైనా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యాలు చేసిన ఘర్షణలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని గ్రామ సభల ద్వారా ప్రజలకు సూచించారు.

# డ్రిప్ పైపులు చోరీ - రూ.1.70 లక్షల నష్టం

యాడికి, మే 26 ప్రభాతవార్త

మండలంలోని తూట్రాళ్లపల్లి గ్రామానికి చెందిన రైతు జంగం నాగేష్‌కు సంబంధించి భోగాలకట్ట గ్రామ మజరాలో 5 ఎకరాల పొలంలో, పత్తి పంట పొలంలో వున్న డ్రిప్ పైపులను శనివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీ చేసినట్లు రైతు తెలిపాడు. వీటి విలువ దాదాపు 1.70 వేల రూపాయల వరకు వుంటుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రిప్ పైపుల చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రైతు నాగేష్ తెలిపారు.

# ఉచిత శిక్షణా తరగతులు

యాడికి, మే 26 ప్రభాతవార్త

స్టెప్ సామాజిక సంస్థ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 30,31 తేదీల్లో రెండు రోజుల పాటు ఉచిత వక్త శిక్షణా తరగతులను గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం నేక్కలులో రమణరావు, సావిత్రమ్మల ధ్యాన ఆరోగ్య ఆశ్రమంలో నిర్వహించనున్నట్లు ప్రముఖ వ్యక్తిత్వ వికాసనిపుణులు, సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల నుండి వంద మంది ప్రతినిధులు హాజరవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిక్షణా కార్యక్రమంలో పది అంశాలపై నిష్ణాతులతో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. హాజరయ్యే వారికి భోజన వసతితో పాటు వక్త శిక్షణకు సంబంధించి పుస్తకాలు అందచేయడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొనే వారు 9491509440, 9491710716 నెంబర్లకు సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

# ఉచిత యోగా శిక్షణా తరగతులు ప్రారంభం



యోగాసనాలు వేస్తున్న దృశ్యం

యాడికి, మే 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పెద్ద గరిడిలో యోగా గురువు గరిడి శివన్న ఆధ్వర్యంలో ఆదివారం నుండి ఉచిత యోగా శిక్షణా తరగతులు ప్రారంభ మైనట్లు ఆయన తెలిపారు. బిపి, షుగర్, గ్యాస్ ట్రుబల్, థైరా యిడ్, నడుము నొప్పులు, మోకాళ్లనొప్పులు, ఊబకాయం, తదితర అనేక జబ్బులు భవిష్యత్తులో రాకు ండా వుండేందుకు ప్రతిరోజు యోగాసనాలు వేయాలని, రోజుకు ఒక గంట యోగా చేస్తే 23 గంటలు ఆరోగ్యంగా వుంటారని శివన్న తెలిపారు. స్థానిక పెద్దగరిడి వద్ద ప్రతిరోజు ఉదయం 5 నుండి యోగా తరగతులు నిర్వ హిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పిల్లలు, పెద్దలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ



రోగికి పండ్లు అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, మే 26 ప్రభాతవార్త

పట్టణంలోని పురాతన శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయ కమిటీ మాజీచైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి పెద్దకుమారుడు బాణా ఉదయసింహారెడ్డి 18వ పుట్టినరోజును పురస్కరించుకుని బాణా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా పట్టణంలోని శ్రీరమణమహర్షి ఆశ్రమంలో వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి వారికి తినిపించి వారి ఆశీర్వాదం తీసుకుని వారికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్‌కుమార్, ఆర్ఎంఒ కృష్ణవేణి, స్టాఫ్ నర్సులు, ఆసుపత్రి సిబ్బంది, ఆశ్రమ నిర్వాహకులు, బాణా సేవా ఫౌండేషన్ సభ్యులు సునీల్‌కుమార్‌రెడ్డి, కార్తీక్, రాజేష్‌నాయుడు, హుసేని, శివ, కుమార్, ఆనంద్, బాబు, యాకోబు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌షాక్‌తో రైతు మృతి



మృతి చెందిన రైతు తిరుపతి నాయుడు

పుట్లూరు, మే 26 ప్రభాతవార్త

మండలంలోని కోమటికుంట్ల గ్రామానికి చెందిన రైతు తిరుపతి నాయుడు (70) ఆదివారం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. తిరుపతి నాయుడు ఉదయం తోటకు నీళ్లు పెట్టేందుకు వెళ్లి ప్రమాదవ శాత్తు బోరు వద్ద విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందారు. మృతునికి భార్య శాంతమ్మ, ఒక కుమార్తె, ఒక కుమారుడు వున్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

# సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు కవాతు



గ్రామంలో పోలీస్ కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

పుట్లూరు, మే 26 ప్రభాతవార్త

జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన శనగల గూడూరు. గరుగుచింతలపల్లి, కోమటి కుంట్ల, మడుగుపల్లి, ఓబులాపురం, కడవకల్లు, ఏ.కొం డాపురం గ్రామాల్లో సిఐ సుబ్ర మణ్యం, ఎస్ఐ హేమాద్రి ఆధ్వర్యంలో పోలీసులు కవా తు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐలు మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్‌లో ఏ పార్టీ విజయం సాధించినా ఎలాంటి గొడవలు చేయ రాదన్నారు. ప్రశాంత వాతావరణంలో వుండాలన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రం బలగాలు, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పిఎస్ నేతలు



ప్రభాకర్ చౌదరికి పూల బొకేను అందిస్తున్న ఎమ్మార్పిఎస్ నేతలు

శింగనమల, మే 26 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వైకుంఠం ప్రభాకర్ చౌదరికి ఆదివారం ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు కెపి.నారాయణస్వామి, శింగనమల ఎం.మునీంధ్ర తదితరులు జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో కలిసి పూల బొకేను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవిష్య త్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# హాసన్‌లో ఘోర రోడ్డుప్రమాదం : ట్రక్‌ను ఢీకొన్న కారు : ఆరుగురు మృతి

హాసన్, మే26, ప్రభాతవార్త ప్రతినిధి : హాసన్ పట్టణం బయట ఈచనహళ్లి వద్ద ఆదివారం వేకువ జామున రోడ్డు ప్రమాదంలో వేగంగా వస్తున్న కారు అదుపుతప్పి రోడ్డుపక్క డివైడర్‌ను ఢీకొట్టి పక్కరోడ్డులోని ట్రక్‌ను తాకటంతో నజ్జునజ్జుఅయ్యింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు మంది మృత్యువాత పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నారాయణప్ప తన కుటుంబ సభ్యులతో కలసి మంగళూరుకు కారులో వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వేగంగా వస్తున్న కారు అదుపుతప్పిబోల్తా కొట్టడం రోడ్డుపక్కన ఉన్న ట్రక్‌కు పెద్ద శబ్దంతో ఢీకొట్టి పూర్తిగా నాశనం అయ్యింది. ఈ ప్రమాదంలో కుటుంబ పెద్ద నారాయణప్ప, సునంద, నేత్రా, చేతన్, జ్యోతి, కారు డ్రయివర్ రాజేష్ మృతి చెందా రు. ట్రక్‌ను ఢీకొన్న వేగానికి కారు నజ్జునజ్జు అయ్యింది. కారులో చిక్కుకుని పో యిన మృతదేహాలను పోలీసులు చాలా కష్టాలతో బయటకు తీశారు. మృతు లంతా చిక్కబళ్లాపుర దేవనహళ్లి సమీపంలోని కారేహళ్లి నివాసులని పోలీసులు చెప్పారు. రోడ్డు ప్రమాదం జరిగిన చోటుకు హాసన్ ఎస్పీ సుజితా మహమద్ హాజరై పరిశీలించారు. గాయపడిన వారిని హాసన్ ఆసుపత్రికి చేర్చారు.

# గ్రంథాలయ వేసవి శిక్షణా శిబిరాలు



వేసవి శిక్షణా శిబిరంలో పాల్గొన్న పాఠకులు, విద్యార్థులు

ముదిగుబ్బ, మే 26 ప్రభాతవార్త

జిల్లా గ్రంథాలయ శాఖ ఆదేశాల మేరకు స్థానిక గ్రంథాలయంలో ఆదివారం నుండి గ్రంథాలయ అధి కారి బొజ్జే నాయక్ ఆధ్వర్యంలో వేస వి శిక్షణా శిబి రాలను ప్రారంభి ంచారు. ఈ శిక్షణా శిబిరానికి మం డలంలోని విద్యార్థులు పాల్గొని పుస్తక పఠనం, కథలు చెప్పడం, హిందీ గ్రామర్, క్యారమ్స్ వంటి నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్ విశ్వనాథ్, విద్యార్థినీ, విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది ఖాదర్‌బాష, తదితరులు పాల్గొన్నారు.